# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : సోమవారం, 17 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 73, పేజీలు 8, వెల: 4.00

Pubished from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ జూన్ 16 (నిఘా న్యూస్):** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల *మిగతా2లో..*

## గీత దాటితే తాట తీస్తా: హోం మంత్రి



**అనకాపల్లి జూన్ 16 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో శాంతిభద్రతలపై దృష్టి సాధించామని హోం మంత్రి అనిత తెలిపారు. గీత దాటితే తాట తీస్తానని పోకిరిలను తనదైన శైలిలో హెచ్చరించారు. ప్రభుత్వ హయాంలో *మిగతా2లో..*


## కేసీఆర్ లేఖపై భట్టి సీరియస్





*హైదరాబాద్ జూన్ 16 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ లేఖ కాక రేపుతోంది. ఎంక్వైరీ కమిషన్ కు కేసీఆర్ ఇచ్చిన వివరణ లేఖ హాట్ టాపిక్ గా మారింది. కేసీఆర్ లేఖపై తాజాగా డిప్యూటీ సీఎం భట్టి స్పందించారు. కేసీఆర్ ఏ తప్పు చేయనట్లయితే కమిషన్ ముందు విచారణకు హాజరైతే వచ్చే నష్టమేంటని ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు కమిషన్ ముందు దర్యాప్తుకు హాజరు కావడానికి వచ్చిన సమస్య ఏంటని నిలదీశారు.*

## బక్రీద్‌ను స్ఫూర్తిగా... త్యాగ గుణం అలవరచుకోవాలి: చంద్రబాబు



*అమరావతి జూన్ 16 (నిఘా న్యూస్) త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం బక్రీదు పండుగ సందర్భంగా ముస్లింలకు చంద్రబాబు, మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.*

*మానవుల్లో త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ ఉద్దేశమని వారన్నారు. స్వార్థం, రాగద్వేషాలు వదిలిపెట్టి త్యాగగుణం పెరగాలని అన్నారు. పండుగ సందర్భంగా పేదలకు ఆహార వితరణ చేస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలందరూ సమైక్యత, సమానత్వం దిశగా అడుగులు వేయాలని, ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందని వెల్లడించారు.*

# వచ్చేవారం... బొగ్గు గనుల వేలం..?





### కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి తొలి ప్రకటన

- తొమ్మిదేళ్లలో ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్ ను వేలం వేయలేదు
- రాష్ట్ర ప్రభుత్వానికి 11 బ్లాకుల జియలాజికల్ నివేదిక
- వీటిలో ఐదు సున్నపురాయి, ఐదు ఇనుప ఖనిజం, ఒకటి మాంగనీస్ బ్లాకు
- జూన్ 30లోగా ఆరు బ్లాకుల వేలం వేయాలి
- లేనిపక్షంలో ఆ బాధ్యతలను కేంద్రమే చేస్తుంది
- దేశవ్యాప్తంగా 354 మినరల్ బ్లాక్ ల వేలం
- 48 చోట్ల ప్రారంభమైన ఉత్పత్తి

*న్యూఢిల్లీ జూన్ 16 (నిఘా న్యూస్): గనుల వేలంపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం కీలక సూచన చేసింది. జూన్ 30 వ తేదీ లోపు కనీసం ఆరు బ్లాకుల కు వేలం నిర్వహించాలని స్పష్టం చేసింది. ఒక వేళ ఆ పనిని రాష్ట్రం చేపట్టక పోతే ఆ ప్రక్రియను తామే పూర్తి చేస్తామని కేంద్ర గనుల శాఖ తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖను రాసింది. తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి 11 బ్లాకుల మిగతా2లో..*



## మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని

### 15 రోజుల్లో అధ్యయనం చేసి టౌమ్‌బౌండ్ నిర్ణయిస్తాం

#### 21 రోజుల్లో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాము: మంత్రి నారాయణ



**అమరావతి జూన్ 16 (నిఘా న్యూస్):** పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా నారాయణ బాధ్యతలు చేపట్టారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఉన్నతాధికారులు, సిబ్బంది అభినందనలు తెలపగా రాజధాని అమరావతి రైతులు సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. 'త్వరలో రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. 15 రోజుల్లో అధ్యయనం చేసి టౌమ్‌బౌండ్ నిర్ణయిస్తాం. పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం చేస్తాం. రాజధాని తొలి దశ పనులకు రూ.48 వేల కోట్లు ఖర్చవుతాయి. మూడు దశల్లో రూ. లక్ష కోట్ల ఖర్చు అవుతుంది. రాజధానిలో రోడ్లు ధ్వంసం, చోరీలపై చర్యలు తీసుకుంటాం. దీనిపై కమిటీ వేసి విచారణ *మిగతా2లో..*



## పోలవరంపై చంద్రబాబు సమీక్ష

### నేడు ప్రత్యక్షంగా సందర్శించనున్న బాబు

**అమరావతి జూన్ 16 (నిఘా న్యూస్):** పోలవరం పనులు ఇక పరుగులు పెట్టిస్తామంటున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు. వారం వారం పోలవరం పనులను సమీక్షిస్తూ జెట్ స్పీడ్‌లో ప్రాజెక్ట్‌ను పూర్తిచేయాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నా మంటున్నారు. దీన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే లక్ష్యంగా ఇకపై ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించాలని డిసైడ్ అయ్యారు. జూన్ 17న సీఎం పర్యటన ఖరారు కావడంతో అధికారులు ఏర్పాట్లపై ఫోకస్ పెట్టారు. పోలవరం ప్రాజెక్టులో 2016 నుంచి 2019 వరకు ఆవిష్కరించిన శిలా ఫలకాలకు మెరుగులు దిద్దే పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. నివేదికలతో పాటు సర్వం సిద్ధం చేసే పనిలో ఉన్నారు. అధికారులు. రేపు ఉదయం చంద్రబాబు పోలవరం చేరుకుని సాయంత్రం వరకు అక్కడే ఉంటారు. అధికారులతో సమీక్ష చేయడంతో పాటు పనులపై దిశానిర్దేశం చేయనున్నారు. పోలవరం *మిగతా2లో..*

## అంతర్ రాష్ట్ర నీటి వివాదాలపై మంత్రి సమీక్ష

### శ్రీశైలం, సాగర్ కాంపోనెంట్లను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదు : ఉత్తమ్



**హైదరాబాద్ జూన్ 16 (నిఘా న్యూస్):** కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు. జలసౌధలో ఇవాళ సుప్రీం కోర్టు, ట్రైబ్యునల్ పెండింగ్‌లో ఉన్న అంతర్ రాష్ట్ర నీటి వనరుల సమస్యలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్, లాయర్ల బృందంతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కృష్ణా జలాల్లో *మిగతా2లో..*

## పోలీసుల అదుపులో రాజాసింగ్

**పశువుల సమస్యపై శనివారం రాత్రి మెదక్‌లో ఘర్షణలు**


**మెదక్ వెళ్లనున్నాడన్న సమాచారంతో ముందస్తు అరెస్టు**



*హైదరాబాదు జూన్ 16 (నిఘా న్యూస్): గోషామహల్‌కు చెందిన బిజెపి శాసనసభ్యుడు టి రాజా సింగ్‌ను పోలీసులు ఆదివారం ఆర్‌జిఐ విమానాశ్రయంలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. రాజా సింగ్ ఆదివారం ఉదయం ముంబై నుండి నగరానికి వచ్చాడు. అతను మెదక్ మిగతా2లో..*

## అమర్‌నాథ్ యాత్రికులకు భద్రత కల్పించాలి

### ఉగ్రవాద అణిచివేతకు త్వరలో ఆపరేషన్



**న్యూఢిల్లీ జూన్ 16 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అన్ని విధాలా అంతమొందించాలని, రాబోయే అమర్‌నాథ్ యాత్రకు భద్రత కల్పించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా భద్రతా బలగాలను ఆదేశించారు.

కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ డివిజన్‌లో ఉద్భవిస్తున్న ఉగ్రవాదాన్ని అణిచివేయాలని, లోయలో దాని పునరుద్ధరణను నిరోధించాలని షా భద్రతా బలగాలకు సూచించారు. కేంద్ర మంత్రి షా *మిగతా2లో..*

## నీట్ వివాదం... నేరస్తులను వదిలిపెట్టేది లేదు

### మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సంచలన వ్యాఖ్యలు

న్యూ ఢిల్లీ జూన్ 16 (నిఘా న్యూస్): నీట్ పరీక్షలో అవకతవకలపై కఠినంగా వ్యవహరిస్తూ ఎన్‌టీఏలో పెద్ద సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని, దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సోషల్ మీడియా వేదిక ఎన్టీఏలో చాలా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో *మిగతా2లో..*





## ఏపీలో 5.3 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్

**జగన్ చేసిన అక్రమాలను ప్రజలకు వివరిస్తాం**

**ఆరోగ్యశ్రీలో అక్రమాలను వదలబోమంటున్న మంత్రి**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**



*అమరావతి జూన్ 16 (నిఘా న్యూస్): జగన్ ప్రభుత్వం అత్యంత ప్రధానమైన ఆరోగ్య రంగాన్ని ఎంతో నిర్లక్ష్యం చేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. నేషనల్ హెల్త్ మిషన్‌తో పాటు పలు కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను కూడా దారి మళ్లించిందని మిగతా2లో..*

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్‌రెడ్డి



(మొదటి పేజీ తరువాయి)

అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయపడ్డారు.

## మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని



(మొదటి పేజీ తరువాయి)

జరిపిస్తాం అని తెలిపారు. త్వరలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం. రాబోయే 21 రోజుల్లో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సమీక్ష అన్న క్యాంటీన్లపైనే చేసినట్టు చెప్పారు. భోజన సరఫరా బాధ్యతను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు. గతంలో చేసుకున్న ఒప్పందం, జీవోలను పరిశీలిస్తున్నామన్నారు. మూడు వారాల్లో ప్రారంభానికి సిద్ధమని ఫౌండేషన్ తెలిపిందన్నారు. అన్న క్యాంటీన్లలో గత ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటు చేసిందని, సచివాలయాలను ఇతర భవనాల్లోకి మార్చాలని ఆదేశించామన్నారు. గతంలో మాదిరిగానే రూ.5 రూపాయలకే అల్పాహారం భోజనం అందిస్తామన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక నేతలు, రాజధాని ఐకాస సభ్యులు పువ్వాడ సుధాకర్‌తో సమావేశమయ్యారు. రాజధానిలో గడిచిన ఐదేళ్లుగా కొందరు వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు దోపిడీకి పాల్పడ్డారని మంత్రి అన్నారు. దీనిపై ఒక కమిటీని నియమిస్తామని, నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు.


## నీట్ వివాదం... నేరస్తులను వదిలిపెట్టేది లేదు



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతోంది. దోషిగా తేలిన వ్యక్తికి అత్యంత కఠిన శిక్ష పడుతుందని అన్నారు. నీట్ వివాదాన్ని ఉద్దేశించి, జవాబు దారీతనం, న్యాయబద్ధత పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాన్ వ్యాఖ్యానించారు. ధర్మేంద్ర ప్రధాన్ నీట్ వివాదాన్ని ప్రస్తావిస్తూ, 'సుప్రీంకోర్టు సిఫారసుల మేరకు 1,563 మంది అభ్యర్థులకు పునఃపరీక్షకు ఆదేశించినట్లు చెప్పారు. రెండు చోట్ల అక్రమాలు గుర్తించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటోంది. ఏదైనా ఉన్నత శ్రేణి ఎన్‌టీఏ అధికారులు దోషులుగా గుర్తించారు. వారు కఠినమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. తప్పు చేసినవారు శిక్ష నుండి తప్పించుకోకుండా ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసర మన్నారు. ఇదిలా ఉండగా, నీట్ యూజీ 2024 కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలంటూ దాఖలైన అభ్యర్థనను సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. కౌన్సెలింగ్‌పై స్టే విధించేందుకు నిరాకరించింది. అయితే ఈ పిటిషన్‌పై విచారణలో భాగంగా ఏన్టీఏతో పాటు కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చింది. రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలంటూ ఆదేశాలు ఇచ్చింది. నీట్ యూజీ 2024 ఫలితాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు తెలపడంతో వారికి మళ్లీ పరీక్ష నిర్వహించనున్నారు. వారందరికీ జూన్ 23న మరోసారి ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30లోపు ఫలితాలను వెల్లడించనున్నారు. రీ ఎగ్జామినేషన్‌కు కూర్చోవడానికి ఇష్టపడని అభ్యర్థులు గ్రేస్ మార్కులు లేకుండా వారి ఒరిజినల్ స్కోర్ ను పరిగణనలోకి తీసుకుంటారు. ఇక జూలై 6న అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని ఎన్టీఏ తెలిపింది.

## అంతర్ రాష్ట్ర నీటి వివాదాలపై మంత్రి సమీక్ష



(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు న్యాయమైన వాటాకు అన్న చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని, ట్రైబ్యునల్ తీర్పు వచ్చేవరకు సగం వాటా కోసం ప్రయత్నించాలని అధికారులకు వెల్లడించారు. శ్రీశైలం, సాగర్ కాంపోనెంట్లను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదన్నారు. కృష్ణా జలాల్లో వాట, ప్రజల ప్రయోజనాల కోసం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకతో చర్చలు జరపడం మంచిదన్న వైద్యనాథన్ బృందం. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహారాష్ట్ర, కర్ణాటకతో చర్చలకు అనుమతి ఇచ్చారు.

# వచ్చే వారం... బొగ్గు గనుల వేలం..?







(మొదటి పేజీ తరువాయి)

జియాలాజికల్ నివేదికలను పంపించినట్లు అధికార వర్గాలు తెలిపారు. వీటిలో ఐదు సున్నపురాయి, ఐదు ఇనుప ఖనిజం, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నాయని, గనుల వేలం విషయం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ పలుమార్లు గుర్తు చేసినప్పటికీ ఆ ప్రక్రియ నిర్వహించలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో జూన్ 30 నాటికి కచ్చితంగా కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని లేఖలో స్పష్టం చేసింది. దేశంలో గనుల వేలం ప్రక్రియ 2015లో ప్రారంభం కాగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట గడువులోగా వేలం ప్రక్రియను పూర్తి చేయకుంటే వాటిని వేలం వేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి దక్కేలా 2021లో నిబంధనలను సవరించారు. దీని ప్రకారం దేశవ్యాప్తంగా 354 ప్రధాన మినరల్ బ్లాక్ లను వేలం వేయగా 48 చోట్ల ఉత్పత్తి ప్రారంభమైంది. కానీ తెలంగాణలో మాత్రం ఈ ప్రక్రియ జరగలేదని కేంద్రం ఆక్షేపించింది.తెలంగాణలో మేజర్, మైనర్ మినరల్ బ్లాకులను వేలం పద్ధతిలో కేటాయించేందుకు గనుల శాఖ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఖనిజాల వారీగా ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి పంపించారు. ఇందులో మూడు సున్నపురాయి బ్లాకులు, 12 చిన్నతరహా ఖనిజాల బ్లాకులు ఉన్నట్లు సమాచారం. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి ఆమోదం రాగానే వేలం ప్రక్రియను ప్రారంభించేందుకు గనుల మంత్రిత్వ శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

కిషన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ అనంతరం కీలక ప్రకటన చేశారు.

కాగా, ఇటీవలే బొగ్గు, గనుల శాఖ మంత్రిగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గనుల వేలం విషయంలో బొగ్గు గనుల శాఖ ఒక కీలక ప్రకటన చేసింది. వాణిజ్యపర అవసరాల కోసం ఉద్దేశించిన బొగ్గు గనుల వేలం వచ్చే వారం జరుగుతుందని బొగ్గు గనుల శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో పదో రౌండ్ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని నిర్వహిస్తారని పేర్కొంది. ఇందులో 62 బ్లాకులను అమ్మకానికి పెడుతారని తెలిపింది.

## పోలవరంపై చంద్రబాబు సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)



ప్రాజెక్ట్ స్టేటస్‌పై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు. పనులు ఎంతవరకు వచ్చాయి ఏఏ పనులు పెండింగ్ ఉన్నాయ్. ఇంకా ఎంత శాతం పనులు పూర్తి చేయాలి. ఎప్పటివరకు కంప్లీట్ చేయగలం, ఇలా ప్రాజెక్ట్ స్థితిగతులపై ఇరిగేషన్ అధికారులను ఆరా తీశారు చంద్రబాబు. గత నెల చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు వర్క్‌కు సంబంధించిన అధికారుల రిపోర్ట్‌ను ఓసారి పరిశీలిస్తే..హెడ్ వర్క్స్ పనులు 72.63 శాతం పూర్తయ్యాయని అధికారులు స్పష్టం చేశారు. రైట్ మెయిన్ కెనాల్ పనులు 92.75 శాతం పూర్తి కాగా లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులు 73.07 శాతం పూర్తయ్యాయి. భూసేకరణ, పునరావాసం మాత్రం 22.55 శాతమే పూర్తయిందని అధికారులు చెప్పారు. ప్రాజెక్టులో అన్ని పనులు కలిపి 49.79 శాతం వరకు పూర్తయ్యాని అధికారులు రిపోర్ట్ ఇచ్చారు. మెయిన్ డ్యామ్ ప్యాకేజ్‌లో భాగమైన స్పిల్‌వే అండ్ రేడియల్ గేట్ల పనులతో పాటు ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల పనులు పూర్తయ్యాయి. అయితే ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్‌కు సంబంధించిన పనులు కూడా కొనసాగుతున్నాయి.

ఇక.. గ్యాప్-1కు సంబంధించి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి కాగా ప్రస్తుతం నేలను గట్టిపరిచే పనులు జరుగుతున్నాయి. గ్యాప్-2కు సంబంధించి నేలను గట్టిపరిచే పనులు జరుగుతున్నాయని.. డయా ఫ్రం వాల్ రిపేర్ల పనులు మొదలైయ్యాయని అధికారులు స్పష్టం చేశారు. గ్యాప్-3కి సంబంధించి కాంక్రీట్ డ్యామ్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. స్పిల్ ఛానెల్‌కు సంబంధించిన పనులు 88 శాతం పనులు పూర్తి కాగా అప్రోచ్ ఛానెల్‌కు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయి. పైలెట్ ఛానెల్ పనులు మాత్రం 48 శాతం జరిగాయి. రైట్ అండ్ లెఫ్ట్ కనెక్టివిటీస్‌కు సంబంధించి 68 శాతం పనులు పూర్తయ్యాయి. పోలవరం పూర్తైతే ఏపీ రూపురేఖలే మారిపోతాయి. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందా అని రాష్ట్ర విభజన జరిగిన రోజు నుంచి అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు.

## గీత దాటితే తాట తీస్తా : హోం మంత్రి



(మొదటి పేజీ తరువాయి)

లా అండ్ ఆర్డర్ ఎలా ఉండేదో అందరికీ తెలుసన్నారు. చంద్రబాబు సీఎంగా ఉంటే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయని వివరించారు.గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని హోం మంత్రి ప్రకటించారు. ఇందుకోసం పోలీసులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడించారు.

## పోలీసుల అదుపులో రాజాసింగ్



(మొదటి పేజీ తరువాయి)

జిల్లాకు వెళ్లనున్నాడని వార్తలు రావడంతో, పోలీసులు అతన్ని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

అతడిని ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి సైబరాబాద్ పోలీసులు, స్థానిక పోలీసులు ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో పెద్దఎత్తున మోహరించారు. పశువుల సమస్యపై శనివారం రాత్రి మెదక్‌లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయని, దీంతో అక్కడి పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. అయితే మెదక్ జిల్లా కేంద్రంలో జంతువధకు సంబంధించిన రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదం కాస్తా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసి భౌతిక దాడులకు పాల్పడే స్థాయికి చేరింది. ఈ ఘర్షణలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక ఈ వివాదం నేపథ్యంలో బీజేపీ నేతలు మెదక్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## అమర్‌నాథ్ యాత్రికులకు భద్రత కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)




అధ్యక్షతన ఆదివారం న్యూఢిల్లీలో అత్యున్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశం జరిగింది. ఇందులో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, కేంద్ర హోం కార్యదర్శి అజయ్ భల్లా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, ఆర్మీ చీఫ్ డిజిగ్నేట్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఐబీ డైరెక్టర్ తపన్ డేకా, జమ్మూ కాశ్మీర్ చీఫ్ సెక్రటరీ అటల్ దుల్లు, సీఆర్‌పీఎఫ్ డీజీ పాల్గొన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో ప్రస్తుత శాంతిభద్రతల గురించి అమిత్ షా సమాచారం తీసుకున్నారు. ఉగ్రవాదానికి మద్దతిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హైవేలు, సున్నిత సంస్థలు, సున్నిత ప్రాంతాలను 24 గంటలూ పర్యవేక్షించాలని ఆయన కోరారు. విదేశీ ఉగ్రవాదులు కేంద్రపాలిత ప్రాంతంలోకి ప్రవేశించే అన్ని చొరబాట్లను మూసివేయాలని ఆయన సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ ప్రక్రియకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించినందుకు భద్రతా బలగాలను అభినందించారు. ఉగ్రవాదాన్ని, దాని మద్దతుదారులను అణిచివేసేందుకు కేంద్రపాలిత ప్రాంత పరిపాలనకు అన్ని రకాల వనరులను అందజేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఇదే తరహాలో సమావేశమై భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌ను తీవ్రతరం చేసేందుకు హోంమంత్రి విస్తృత మార్గదర్శకాలను ఇవ్వనున్నారని పలు వర్గాలు తెలిపాయి.

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి, కథువా మరియు దోడా జిల్లాల్లో గత నాలుగు రోజుల్లో ఉగ్రవాదులు నాలుగు చోట్ల దాడి చేసి తొమ్మిది మంది యాత్రికులు, సిఆర్పిఎఫ్ జవాన్‌ను చంపారు. ఏడుగురు భద్రతా సిబ్బందితో సహా పలువురు గాయపడ్డారు. కతువా జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు అనుమానిత పాకిస్థాన్ ఉగ్రవాదులు కూడా మరణించారు. వారి నుంచి భారీ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ కాశ్మీర్ హిమాలయాల్లోని అమర్‌నాథ్ గుహ పుణ్యక్షేత్రానికి వార్షిక తీర్థయాత్రకు ముందు ఈ సంఘటన జరిగింది. ఈ యాత్ర జూన్ 29 నుంచి ప్రారంభమై ఆగస్టు 19 వరకు కొనసాగుతుంది. యాత్రికులు జమ్మూ కాశ్మీర్‌లోని బల్తాల్, పహల్గామ్‌లోని రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్‌కు వెళతారు.

# ఏపీలో 5.3 కోట్ల మందికి క్యాన్సర్ స్ర్కీనింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన పలు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలోని ఆయనకు ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కుటుంబ సభ్యులు, అధికారులతో కలిసి పదవీ బాధ్యతలు చేపట్టారు. క్యాన్సర్‌ను ముందుగానే పసిగట్టేందుకు రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది స్ర్కీనింగ్ పరీక్షలు చేసే ఫైల్‌పై తొలి సంతకం, 18ఏళ్లలోపు విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద స్ర్కీనింగ్ చేసే ఫైల్‌పై రెండో సంతకం చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సత్యకుమార్ యాదవ్... క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేలా అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ఎయిమ్స్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపర్చడంతో పాటు సిబ్బందినీ సమకూర్చబోతున్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణిస్తున్నారు. ఏటా సగటున



48వేల మంది కేన్సర్ మహమ్మారి బారిన పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఓరల్, బ్రెస్టు, సర్వైకల్ క్యాన్సర్ల నివారణపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంతో పాటు క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి వైద్య సేవలందించాలనే లక్ష్యంతో 5.30 కోట్ల ప్రజలకు మందికి స్ర్కీనింగ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంటూ తొలి సంతకం చేశా. ఇందులో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ఏఎన్ఎంలు, ఆశాలు, ఇతర అంబాసిడర్లకు హోమీ బాబా కేన్సర్ ఇన్ స్టిట్యూట్ ద్వారా శిక్షణ ఇప్పిస్తాం. అలాగే, 18 ఏళ్లలోపు విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద స్ర్కీనింగ్ చేసే ఫైల్‌పై మరో సంతకం చేశా.

'అత్యంత ప్రధానమైన ఆరోగ్య రంగాన్ని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసింది. నేషనల్ హెల్త్ మిషన్‌తో పాటు పలు కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను కూడా దారి మళ్లించింది. ఈ విషయంలో కోర్టులు మొట్టికాయలు మొట్టినా, కేంద్రం పెనాల్టీ వేసినా గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించింది. ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా నీరుగార్చేలా అమలుపర్చారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకోకుండా అనుబంధ ఆసుపత్రులను అభివృద్ధి పర్చకుండా, మౌలిక వసతలు కల్పించ కుండా తొందరపాటు చర్యగా రాష్ట్రంలో వైద్య కళాశాలను మంజూరు చేశారు. ఆరోగ్య శ్రీలో గత ప్రభుత్వం చేసిన తప్పులన్నీ సరిచేసి రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న నూతన కలెక్టర్




**వేములవాడ, జూన్ 16 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదివారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ఈవో రామకృష్ణ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకున్న అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటిన రాము




**బైంసా, జూన్ 16 (నిఘా న్యూస్):** ఆపదలో ఆపద్బాంధవుడిగా ఆదర్శంగా నిలుస్తున్న బ్లడ్ డోనర్స్ సేవలు వెలకట్టలేనివి రక్తదాత రాము అన్నారు. ప్రతి నిత్యం ఆసుపత్రిలో రోగులకు రక్తం అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ గ్రూప్ డోనర్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు సురేష్ తక్షణమే ఆదుకోవడం శుభ పరిణామం అన్నారు. ఆదివారం బైంసా పట్టణంలో శ్రీ సాయి నర్సింగ్ హోం లో జ్యోతి అనే మహిళ రోగికి ఎనీమియా ఆపరేషన్ కోసం వైద్యురాలు వనజ రక్తం అవసరం కాగా, ఆదిత్య హాస్పిటల్ లో పని చేస్తున్న రాము ముందుకు వచ్చి రోగి ఆపరేషన్ కు రక్తదానం చేసి, ఆపరేషన్ కు సహకరించిన రక్తదాత, బ్లడ్ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు



**వేములవాడ, జూన్ 16 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డాలో ఉన్న మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ముందు ఉచితంగా బీపీ, షుగర్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న మెడ్ ప్లస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా బక్రీద్ పండగను నిర్వహించాలి



**నారాయణపేట, జూన్16 (నిఘా న్యూస్):** బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. నారాయణపేట జిల్లా పరిధిలో ఉన్న ఈద్గాల దగ్గర ప్రార్థనల సమయంలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పండగ రోజు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలకు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతా మత సామరస్యాన్ని కాపాడుకుంటూ సామరస్యంగా, శాంతియుతంగా పరస్పరం ఇతర మతాలను గౌరవించుకుంటూ తమ పండగలను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## పేద విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

### అంబర్ పేటలో ఘనంగా వీహెచ్ జన్మదినం



నల్లకుంట, జూన్ 16 (నిఘా న్యూస్): మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు జన్మదినాన్ని పురస్కరించుకొని అంబర్ పేట కాంగ్రెస్ నాయకులు ఆదివారం పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. నల్లకుంట నరసింహ బస్తీ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి(చిన్నారి), అజయ్ కుమార్, జిబి శ్యామ్ రావు, దేవిరెడ్డి విజిత రెడ్డి, కట్టెల సుభాష్, సిహెచ్ మురళి, ఎడ్ల నరేందర్ రెడ్డి,లక్ష్మణ్, శరత్ ముదిరాజ్,కాంతారావు, సాగర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభుదాస్, శ్రవణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.

### విహెచ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్లు



బాగ్ అంబర్ పేట, జూన్ 16 (నిఘా న్యూస్): మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ను అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి(చిన్నారి), అజయ్ కుమార్, జిబి శ్యామ్ రావు, దేవి రెడ్డి విజిత రెడ్డి, కట్టెల సుభాష్, సిహెచ్ మురళి, ఎడ్ల నరేందర్ రెడ్డి,లక్ష్మణ్, శరత్ ముదిరాజ్,కాంతారావు, సాగర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభుదాస్, శ్రవణ్, శ్రీకాంత్ లు బీహెచ్ ను ఆయన స్వగృహంలో కలిసి పండ్లను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పేద విద్యార్థుల విద్యా వైద్యం ఖర్చులు భరిస్తాను



## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతపూర్, జూన్ 16 (నిఘా న్యూస్):** రామంతపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం, అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వంశరాజ్ కమ్యూనిటీకి చెందిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, ఉత్తీర్ణులై ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ఈ సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగం పొందినటువంటి వంశరాజ్ యువతీ యువకులకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఈటల జమున, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మానవ హక్కుల వేదిక సభ్యులు జీవన్ కుమార్, సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయి కిరణ్ హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వంశరాజ్ కమ్యూనిటీకి చెందిన విద్యార్థిని, విద్యార్థులు, విద్యా వైద్యం విషయంలో ప్రతిభ కనబరిచి చదువుకునే స్తోమత లేని విద్యార్థిని విద్యార్థులకు అలాగే మెడిసిన్ లో ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఐదు సంవత్సరాలు సొంత ఖర్చుతో చదివిస్తానని వారు గుర్తు చేశారు. అనంతరం ఈటల జమున మాట్లాడుతూ అమ్మానాన్న పౌండేషన్ వారికి వంశరాజ్ కులస్తులకు విద్యార్థిని విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి తీరుస్తానని వారి అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిటికెల కృష్ణయ్య, అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ చైర్మన్ దీర్ఘ జీవ తిరుపతయ్య, రామంతపూర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్, ఉపాధ్యక్షులు రాసని బాలస్వామి, చిన్న కృష్ణ, వెంకటయ్య, వేణు, బాలు, వీరస్వామి, బాలస్వామి, బాలచందర్, రాము, మల్లేష్, సురేష్, యది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యులు సహకరిస్తేనే సంఘం అభివృద్ధి



## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచన

**బాలాపూర్, జూన్ 16 (నిఘా న్యూస్):** సంఘం అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు సభ్యులు సహకరించాలని, అందరి సూచనలు తీసుకొంటామని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ కుమార్ గుప్తా అన్నారు. ఆదివారం కార్పొరేషన్ సంఘం మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరగడానికి సహకరించిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జమా ఖర్చులు సభ్యులకు వివరించారు. సభ్యులను ఉత్తేజ పరచడానికి హాజరైన లక్కీ డీప్ నిర్వహించారు. డ్రాలో గెలుపొందిన నీలా వెంకటేష్ గుప్తాకు వెండి నాణెం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ తెరెట్పల్లి శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు పచ్చిపులుసు రామచంద్ర మూర్తి గుప్త, సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల రవీందర్ గుప్త, కోశాధికారి గుడిపాటి శ్యామ్ ప్రసాద్ గుప్త, ఆర్గనైజింగ్ కార్యదర్శి మంచన శుభకుమార్ గుప్త, అదనపు ప్రధాన కార్యదర్శి నాగ శంకర్ గుప్త, అదనపు కోశాధికారి పబ్బా రాజు గుప్త, పీఆర్ఓ కొక్కొండ లక్ష్మణ్ గుప్త, మీడియా కన్వీనర్ అన్నా సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలలో వదంతులను నమ్మవద్దు

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, జూన్ 16 (నిఘా న్యూస్):** సోషల్ మీడియాలో వచ్చే ఏలాంటి వదంతులను, పుకార్లను నమ్మద్దు. శాంతియుతంగా పండుగలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజా నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన, ఫార్వర్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించండి

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు హేమంతరావు





**ఖమ్మం, జూన్ 16 (నిఘా న్యూస్):** పార్టీ బలోపేతం, విస్తరణే లక్ష్యంగా రూపొందించిన ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగి సత్ఫలితాలను సాధించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు.ప్రతి కార్యకర్తకు రాజకీయ సైద్ధాంతిక అవగాహన ముఖ్యమని అందు కొరకు గ్రామస్థాయి నుండి సైద్ధాంతిక అవగాహన కలిగించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం జమ్ముల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ప్రత్యేక రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.బిజెపిని ఇంటికి పంపించేందుకు దేశ ప్రజలు సిద్ధమయ్యారని ఇండియా కూటమిలో నెలకొన్న అనివార్య పోటీలు బిజెపి మిత్ర పక్షాలు కొన్ని రాష్ట్రాలలో మంచి ఫలితాలు సాధించడం మోడీ అధికారం చేపట్టేందుకు కారణమైందన్నారు. బిజెపి రామనామం,అయోధ్య నినాదాలు పని చేయలేదని హేమంతరావు తెలిపారు. రాష్టంలో ప్రజల చూపు ఇప్పుడు రుణమాఫీ పై ఉందని రుణమాఫీ విధి విధానాలు రూపకల్పనకు ముందు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఆలోచన చేయాలని,హామీ నెరవేరడమే లక్ష్యంగా రుణమాఫీ నియను, నిబంధనావళి ఉండాలని హేమంతరావు సూచించారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్త శుద్ధి చూపని నేపథ్యంలో ఆందోళనల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని ఆయన కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని పార్టీ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో 14, 15 తేదీలలో నిర్వహించిన శిక్షణా తరగతులు విజయవంత మయ్యాయని నియోజక వర్గ మండల, గ్రామ స్థాయిలో సైతం కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు కార్యక్రమం రూపొందించడం జరిగిందని రెండు మాసాల్లో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. పార్టీ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రవేశ పెట్టారు.

# ఎంఏ లతీఫ్ కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి



**నిర్మల్/భైంసా, జూన్ 16 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏంఏ లతీఫ్ కు నామినేటెడ్ పదవి కల్పించాలని కోరుతూ ఆదివారం ఇలేగాం గ్రామ మైనార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్ని కలిశారు. భైంసా పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ముధోల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం గత కొన్ని సంవత్సరాలుగా సేవ భవంతో కరోనా కష్టకాలంలో ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారని వివరించారు. ప్రజల కష్టాలు తెలుసుకుంటూ సేవకుడిలా పని చేస్తున్నాడని అన్నారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఆయనకు నామినేట్ పదవి ఇప్పించాలని పలు గ్రామాల మైనారిటీ సంఘు నాయకులు కోరారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి



**నందిగామ, జూన్ 16 (నిఘా న్యూస్):** గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని ఈదులపల్లి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి గ్రామ నాయకులు స్థానిక ఎంపీటీసీ మాధవి రవీందర్, వీర్లపల్లి ఎంపిటిసి కాట్నా లత ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీని సన్మానించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు రాల్లబండి శ్రవన్ గౌడ్, బంటారం గణేష్ గౌడ్, ముత్యాల నర్సింలు గౌడ్, పి.శ్రావణ్ కుమార్, కమ్మరి అశోక్, కమ్మరి శ్రీహరి శ్రీధర్ గౌడ్, జీనుకుంట్ల శేఖర్ గౌడ్, జయ రాములు గౌడ్, జయ రాములు గౌడ్, నరసింహులు బాలయ్య, నవీన్ శ్రీశైలం, చాకలి శ్రీ శైలం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆధ్వర్యంలో భీమన్న దేవుని పండగ



**లోకేశ్వరం, జూన్ 16 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన లోకేశ్వరంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం భీమన్న దేవుని పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ కుల పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాల ప్రారంభానికి ముందు భీమన్న దేవునికి పండగలు నిర్వహించడం అనాధిగా వస్తున్న ఆచారమని,ఆ భీమన్న దేవుడి ఆశీస్సులతో సకాలంలో ఆశించిన రీతిలో వర్షాలుపడి గ్రామం సుభిక్షంగా విరజిల్లాలని మొక్కులు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మెండే నర్సయ్య,గాదెపెల్లి బాబు, ముత్యం,సంటెన్నోల్ల గంగాధర్,ఎర్రమల్కు గంగాధర్, పోతన్న, బోయిడి లక్ష్మణ్, రమేష్, సవీన్,అశోక్, సురేష్, రాములు, భోజన్న, సాయన్న, యువకులు, పిల్లలు, పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన వెల్దేవి గ్రామస్తులు



**అడ్డగూడూరు, జూన్ 16 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని పెద్ద అంబర్పేట్లోని వారి క్యాంప్ కార్యాలయంలో వెల్దేవి గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, అడ్డగూడూరు యూత్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ వరుణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి వంశీ గౌడ్, కడియం మహేష్, రాచకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట కలెక్టర్ గా శిక్తా పట్నాయక్ బాధ్యతలు



**నారాయణపేట, జూన్ 16 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా శిక్తా పట్నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న శిక్తా పట్నాయక్ నారాయణ పేట జిల్లా కలెక్టర్గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఇక్కడి జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ.నర్సింగరావు, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు, సిబ్బంది, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. కాగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ శిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల కార్యాలయాలను పరిశీలించారు.

## ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

### హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చార్మినార్, జూన్ 16 (నిఘా న్యూస్):** హైదరాబాద్ పట్టణంలోని అలియబాద్ లోని మున్నూరు కాపు సంఘం ఆవరణలో పాత నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ మెరిట్ స్టూడెంట్స్, క్యాష్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

## పేదల ఆరోగ్యం కోసం ఆర్థిక సహకారం

### సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 2.5లక్షల చెక్కు అందజేత

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, జూన్ 16 (నిఘా న్యూస్):** అనారోగ్యాల బారిన సామాన్య ప్రజలు, పేదలు పడినప్పుడు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం మొదళ్ల గూడ గ్రామ పంచాయతీలో మసీద్ మామిడిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం కృషి చేసినందుకు బాధితులు గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును బాధితుడు అందుకున్నారు. మసీద్ మామిడిపల్లి గ్రామానికి చెందిన ఏ. సుధాకర్ 2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెక్కును రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, నవీన్ గౌడ్, సుదర్శన్, జంగయ్య నరసింహులు నవీన్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్లామ్ స్టూడియోస్ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభం



**చిలుకానగర్, జూన్ 16 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ లోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో గ్లామ్ స్టూడియోస్ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ గ్లామ్ స్టూడియోస్ ఫ్యామిలీ సెలూన్ అధినేత వడ్డేపల్లి వీరేందర్ మరెన్నో షాపులు ప్రారంభించాలని నగర ప్రజల మన్ననలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సెలూన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ కు శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు నేతలు



**ఉప్పల్, జూన్ 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ఉపాధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు జన్మదినం సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు యువక మండలి ప్రతినిధులు విహెచ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ఉపాధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ వి. హనుమంతరావు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి హనుమంతరావు ఆయనకు తగిన పదవిని అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, యాదగిరిగుట్ట మున్నూరు కాపు వసతి గృహం ట్రస్ట్ సభ్యులు పాలగుల శ్రీనివాస్, యువక మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అది అవినాష్, జి.నవీన్ కుమార్, కోశాధికారి మన్నె మోహన్, కార్యవర్గ సభ్యులు రఘు, సాయి ప్రసాద్, చవా అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**పెబ్బేరు, జూన్ 16 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బక్రీద్ పండుగ సందర్భంగా పేద ముస్లిం మహిళలకు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఆధ్వర్యంలో 50 మంది పేద ముస్లిం మహిళలకు చీరలు బక్రీద్ తోఫాగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండ గను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూగుర్ మసూమ్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు జకీర్, జాయింట్ సెక్రటరీ అమెర్, సమీర్, మునీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయొద్దు

### ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి: కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి



**కారేపల్లి, జూన్ 16 (నిఘా న్యూస్):** గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయొద్దని సింగరేణి సీఐ బి తిరుపతిరెడ్డి అన్నారు.ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని క్రాస్ రోడ్లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు అధ్యక్షతన సింగరేణి మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా సింగరేణి సీఐ బి.తిరుపతిరెడ్డి,మండల వైద్యాధికారి భూక్య సురేష్ లు పాల్గొని గ్రామీణ వైద్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపీలు రాజకీయాల కతీతంగా ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించాలని సూచించారు.ఎవరైనా పరిధికి మించి వైద్యం చేస్తే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో పనిచేస్తున్న కొందరు గ్రామీణ వైద్యులపై తమకు ఫిర్యాదులు అందాయని నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారితో మమేకమై ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలన్నారు. ఎవరు కూడా ఎలాంటి అనుమతులు లేకుండా భారీ స్థాయిలో మందులు తీసుకొచ్చి నిల్వ ఉంచుకో రాదన్నారు. గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని సింగరేణి మండల వైద్యాధికారి జి. సురేష్ అన్నారు.గ్రామీణ వైద్యులు అత్యధిక మోతాదు కలిగిన యాంటీబయాటిక్స్ కానీ, స్టెరాయిడ్ ఇంజక్షన్లు కానీ ఇవ్వవద్దని,ఒకవేళ ఎవరైనా ఇస్తే వారిపై కేసు నమోదు చేసి,వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆర్ఎంపీలు పని చేయాలన్నారు. గ్రామీణ వైద్యులు రాత్రనక, పగలనక గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించి వారి మన్ననలు పొందాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు సూచించారు. గ్రామాలలో ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్న గ్రామీణ వైద్యులపై ఐఎం సి డాక్టర్ల బృందాలు తనిఖీల పేరుతో ఆర్ఎంపీలను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు.క్వాలిఫైడ్ డాక్టర్ల ఆసుపత్రులలో కనీసం ఐదు సంవత్సరాల పైగా కాంపౌండర్లుగా పనిచేసిన అనుభవంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను పెట్టుకొని జీవిస్తున్నామని రాష్ట్రంలో ఒకరో ఇద్దరో ఆర్ఎంపీలు చేసిన వైద్యం వికటించి జరిగిన తప్పులకు గ్రామీణ వైద్యుల వ్యవస్థపై నిందలు వేయటం సరిగా కాదన్నారు. అధిక మోతాదులో యాంటీ బయటిక్స్ వాడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలి కానీ జిల్లాలోని అందరి ఆర్ఎంపీలపై తనిఖీల పేరుతోదాడులు చేయటం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్యం చేసేందుకు శిక్షణ ఇచ్చి గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటరామయ్య, వాసుదేవరావు,కారేపల్లి, కామేపల్లి ఇల్లందు మండలాల అధ్యక్షులు మండేపూడి వీరయ్య చౌదరి,దుస్సా మనోహర్, మల్లికార్జున్, నాయకులు మొహమ్మద్ షాదిక్ అలీ,బి వెంకటేశ్వర్లు,ఆకారపు రఘు,దాసరి వెంకటేశ్వర్లు, గణితి సైదులు,మధు,బండి వెంకటేశ్వర్లు కొండలరావు, హైమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ధర్మపురి, జూన్ 16 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1988-89 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పత్తిపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వారికి విద్య నేర్పి,విద్య బుద్ధులు,ఆటలు,పాటలు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించారు. మొదటగా ఉపాధ్యాయులను స్టేజ్ పైకి ఆహ్వానించి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి, విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి మేమెంటోలు అందజేశారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు చేసిన తోటి విద్యార్థి కోయడ రవీందర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న లచ్చయ్యకు నగదు సాయం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. కోయడ రవీందర్ గౌడ్, సురకంటి శ్రీనివాస్ రెడ్డి,రంగోజు సత్యనారాయణ, కలవేణి రాయమల్లు, నోముల తిరుపతిరెడ్డి,రంగు శ్రీనివాస్ గౌడ్,కొత్తపెల్లి రవీందర్, టీ.తార,రాజేశ్వరి,పద్మ పూర్వ విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.




మహేశ్వరం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డి ముత్తయ్య ముదిరాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నేతలు ప్రమోద్, రాందాస్, డి.రమేష్ ముదిరాజ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, మహేశ్వరం పీఏసీఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మహేశ్వరం మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ వాసు బాబు శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

*-పహాడీషరీఫ్, జూన్ 16 (నిఘా న్యూస్):*

## విద్యా, వైద్యం, ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యత





### కలెక్టర్ ఆదర్శ్ సురభికి శుభాకాంక్షలు తెలిపిన చిన్నా రెడ్డి

**వనపర్తి, జూన్ 16 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు విద్యా, వైద్యానికి ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. 2018 బ్యాచ్ ఐఏఎస్ అయిన ఆదర్శ్ సురభి ఆదివారం వనపర్తి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ గా బాధ్యతలను స్వీకరించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని ఐడిఒసి ప్రాంగణంలో పూల మొక్కతో సాదరంగా ఆహ్వానం పలికారు. వనపర్తి జిల్లా కలెక్టర్ గా సిటిసి పై సంతకాలు చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు విద్యా పరంగా అభివృద్ధి చేసేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాకు కలెక్టర్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేస్తూ తన శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు. తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. అనంతరం జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది కలెక్టర్ కు మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. డిపిఆర్ఓ సీతారాం, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డిఈఒ గోవిందరాజులు, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, సిపిఒ చంద్రశేఖర్ రాజు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, డిటి మధు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## వెంకట్యా తండాలో ఘనంగా బోనాలు

### అమ్మవార్లకు మొక్కులు చెల్లించిన గ్రామస్తులు



**కారేపల్లి, జూన్ 16 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల వ్యాప్తంగా బోనాల సందడి అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు, ఆడపడుచులు గ్రామాల్లో బోనాలు అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామంలో మహిళలు గ్రామపెద్దలు యువత, పిల్లలు అందరూ గజ్జె లాగులతో మహిళలు మేళాలతో డిజె సౌండ్స్ తో ఆనందంతో బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామస్తులు మేకపోతు, కోళ్లను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. వర్షాలు చల్లగా పడాలని, పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. మహిళలు పాయసం వండి అమ్మవారికి సమర్పించారు. బోనాలు కార్యక్రమంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## గ్రామాల్లో క్రీడలు లేని ప్రాంగణాలు

### ప్రజాధనం వృధా చేసిన పాలకులు




**కారేపల్లి, జూన్ 16 (నిఘా న్యూస్):** పల్లెల్లో క్రీడలను ప్రోత్సహించటంతో పాటు గ్రామీణ క్రీడాకారులను వెలికితీసే ప్రధాన ఉద్దేశ్యంతో కారేపల్లి మండలం వ్యాప్తంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో హడావుడిగా ఏర్పాటు చేసిన ఈ క్రీడా ప్రాంగణాల వలన కలిగిన ప్రయోజనం శూన్యమనే చెప్పాలి. ప్రభుత్వ భూములను సేకరించి లక్షల రూపాయలు ఖర్చు చేసి క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తే, ఆ ప్రాంగణాల్లో ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ప్రజాధనాన్ని మట్టి పాలు చేస్తున్న పాలకులను ఇప్పటి ప్రభుత్వమైన పూర్తిస్థా యిలో పర్యవేక్షించి మండలవ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను గ్రామ యువత ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని పై స్థాయి అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## భద్రకాళి ఆలయంలో కలెక్టర్ పూజలు



**వరంగల్, జూన్ 16 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలోనీ చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సత్య శారద దేవి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సత్య శారదా దేవికి ఆలయ ఈవో కె శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం వేద స్వస్తి మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం కలెక్టర్ సత్య శారద దేవి గారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు వేద పండితులు ప్రదీప్ కుమార్ శర్మ ముఖ్య అర్చకులు వెంకట నాగరాజ్ శర్మ, అర్చకులు రమేష్ శర్మలు మహాదాశీర్వచనం జరిపి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు.

# మద్యపానంతో కాలేయానికి ప్రమాదం

### జనరల్ మెడిసిన్ డాక్టర్.ఎం.కీర్తి



**వికారాబాద్, జూన్ 16 (నిఘా న్యూస్):** మోతాదుకు మించి ఆల్కహాల్ సేవిస్తే కాలేయం అనారోగ్యానికి గురవుతుందని జనరల్ మెడిసిన్ డాక్టర్ ఎం.కీర్తి వెల్లడించారు. కాలేయానికి అనారోగ్య సమస్య ఏర్పడితే తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడడానికి అవకాశం ఉంటుందని వివరించారు. శరీరంలో దెబ్బతిన్న కణాలను తిరిగి అభివృద్ధి చేసుకోగల సామర్థ్యం ఒక్క కాలేయానికి (లివర్) మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. కావున కాలయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడమే శ్రేయస్కరం అన్నారు. ఈ సందర్భంగా జనరల్ మెడిసిన్ డాక్టర్ ఎం. కీర్తి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఆసుపత్రికి అనారోగ్యంతో వచ్చిన ప్రజలకు ఆప్యాయతతో పలకరించి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కొంతమంది యువత సరదా కొరకు మద్యపానం సేవించడం మొదలు పెడతారని, అది అలవాటుగా మారి మద్యపానానికి బానిసలు గా మారుతున్నారని,తద్వారా అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని వెల్లడించారు. యువత మద్యపానానికి దూరంగా ఉండడమే ఉత్తమమని సూచించారు. మద్యపానానికి బానిసై ప్రతిరోజు అధిక మోతాదులో మద్యపానం సేవించే వారిలో కాలేయ వ్యాధి సమస్యలు తప్పవని హెచ్చరించారు. కాలేయ వ్యాధి లక్షణాలు తెలిపారు. కాలేయానికి వాపు రావడం, కాలేయం చేసే పని ప్రక్రియ ఆగిపోవడం. దీనినే వైద్య పరిభాషలో సిరోసిస్ ఆఫ్ లివర్ అంటారని పేర్కొన్నారు. ఆకలి మందగించడం, వాంతులు, కళ్ల పసకలు, కళ్ళ వాపులు, కడుపు వాపు, కడుపునొప్పి, ముఖం వాపు, రక్తహీనతకు గురికావడం పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వెల్లడించారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం కాలేయం చుట్టూ రక్త కణాలలో వాపు రావడంతో, రక్త కణాలు ఒత్తిడికి గురై మనిషి రక్తపు వాంతులు చేస్తాడని వివరించారు. ఈ దశలో లివర్ మొత్తానికి చెడిపోయే ప్రమాదం ఉందని సూచించారు. మనిషి కోమాలోకి వెళ్ళిపోయే పరిస్థితి దాపురుస్తుందని అన్నారు. కావున మద్యం ప్రియులు పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి డాక్టర్లు సూచించిన వైద్య పరీక్షలు చేయించుకుని, మద్యపానానికి దూరంగా ఉండాలని హితబోధ చేశారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వారు సంబంధిత డాక్టర్లను సకాలంలో సంప్రదిస్తే రక్త పరీక్షలు, కాలేయం (లివర్) పరీక్షలతో పాటు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి కాలేయం ఎంత పరిమాణంలో అనారోగ్య సమస్య ఏర్పడిందో నిర్ధారణ చేసుకుని తగిన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. కాలేయానికి సంభవించిన అనారోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైతే శస్త్ర చికిత్స సైతం చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు మద్యపానానికి బానిసైన వారికి మానసిక వైద్యునిపుణులు మద్యానికి దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఆరోగ్య నియమావళి లో భాగంగా యువత, వయసు పైబడిన వారు మద్యపానానికి దూరంగా ఉండటమే ఉత్తమమైన మార్గమని హితవు పలికారు.



అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి పిగ్లీపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, స్థానిక మండల, మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

*-అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 16 (నిఘా న్యూస్):*

## విద్యుత్ షాక్ తో మేకల మృతి



**దేవరుప్పుల, జూన్ 16 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం చిన్నమడూర్ గ్రామంలో మొటికె నర్సయ్య తండ్రి మల్లయ్య మేకలు మేపుతుండగా మేస్తున్న తరుణంలో నాలుగు జీవాలు అక్కినిపెల్లి. రాములు, బావి వద్ద,100 కేవిఏ ట్రాన్సఫార్మర్ వద్ద షాక్ రావడం వలన గొర్రెలు, మేకలు మృతి చెందాయి వాటిని చూసి కుటుంబ సభ్యులు దుఃఖటిస్తున్నారు. మేకలు దాదాపు 60వేల విలువగల జీవరాసులు మృతి చెందాయి అని మొటికె నర్సయ్య అన్నారు. వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.



టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ముజీబ్ ను శాలువా, పూలమాలలతో సత్కరిస్తున్న 1969 ఉద్యమకారుడు ఉప్పు సుధాకర్ తదితరులు.

*-బాగ్ అంబర్ పేట్, జూన్ 16 (నిఘా న్యూస్):*

## గణేష్ నగర్ అధ్యక్షుడిగా ఐలయ్య యాదవ్

### నూతన అధ్యక్షుడిని సన్మానించిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి, జూన్ 16 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షుడిగా నీలారపు అయిలయ్య యాదవ్ ఘనవిజయం సాధించాడు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తనను గెలిపించిన కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మిగతా కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామని, కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ కాలనీవాసులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కలపించండి

### మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఈగ శ్వేత



**కీసర, జూన్ 16 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో గత 15 సంవత్సరాలుగా సుమారు పన్నెండు వందలకు పైగా ప్రజలు జీవిస్తూ వివిధ ప్రదేశాల్లో ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి సరిపడ బస్సుల సౌకర్యం లేక నానా ఇబ్బందులకు గురవుతూ ఆటోలో వెళ్తూ పనులు చేసుకుంటున్న ప్రజల సౌలభ్యం కోసం స్థానిక దమ్మయిగూడ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ శనివారం స్థానిక పరిధిలోని కుషాయిగూడ డిఫో మేనేజర్ ను కలసి ఆర్జీకే లో నివసిస్తున్న ప్రజలు తరపున వారికి రవాణా సౌకర్యం కోసం అదనపు బస్సులను పునరుద్ధరించి మెహిదిపట్నం, కోఠి తదితర ప్రదేశాలకు వెళ్ళుటకు ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాల్సిందిగా కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి కుషాయిగూడ డిపో మేనేజర్ తక్షణమే స్పందించి ఆర్జీకే కాలనీలో నివసించే ప్రజలకు బస్సుల సంఖ్యను పెంచి వారికి మేలు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయి గూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు రామారావు,మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ దేవాలయ నిర్మాణానికి చేయూత



### మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్, ఘట్కేసర్ ఎంపీపీ వైయస్సార్

**హైదరాబాద్, జూన్ 16 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సాయి ప్రియ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం, అదేవిధంగా మహా శివాలయ దేవాలయ నిర్మాణమును సందర్శించిన మేడ్చల్ అసెంబ్లీ భాజాప ఇంచార్జ్, ఘట్కేసర్ మండల్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, గుడి నిర్మాణంకై తన వంతు చిన్న సహాయంగా సొంత ఖర్చులతో స్లాబ్ నిర్మాణం చేయిస్తానని దేవాలయ కమిటీకి, కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంతో పాటు ఆ మహా శివుడి దేవాలయం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యువమోర్చా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, సాయి ప్రియ నగర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి కోశాయాధికారి సత్యనారాయణ, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ కోశాయాధికారి సమ్మయ్య చారి కాలనీవాసులు అంకిరెడ్డి, మల్లారెడ్డి సిద్దేశ్వర్, శివ దామెర్ల రాజ శేఖర్ రెడ్డి,మధుకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,లక్ష్మీ నారాయణ మధుసూదన్ రెడ్డి బాలాజీ, భక్తులు పలు కాలనీల వాసులు, ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారులు






### ఆవాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.అబ్బాస్

**వనపర్తి, జూన్ 16 (నిఘా న్యూస్):** సమాజంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడీ చేసి లాభం పొందుతున్నారని ఆవాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్బాస్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండ్ల రాజు అధ్యక్షతన తరగతులు ప్రారంభించగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ ఎప్పుడూ కార్మికుల శ్రమ వల్ల లాభం వస్తుందని, దీనిని 1867లో కారల్ మార్క్స్ పెట్టుబడి గ్రంథం ద్వారా వివరించారన్నారు. సరళీకరణ విధానాలు, కార్మికులపై ప్రభావం అనే అంశంపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ క్లాస్ బోధించారు. 1991 నుండి ప్రారంభమైన సరళీకరణ విధానాల గురించి నేటి వరకు జరిగిన పరిణామాలను కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను ఆయన వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, నేడు కార్మిక సంఘం పెట్టుకోవడం కష్టంగా మారిందని, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు లేకుండా పోయిందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కోశాధికారి శారద, సహాయ కార్యదర్శి రమేష్, గంధం మదన్, బుచ్చమ్మ, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, హమాలి, అంగన్వాడి, ఆశ, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ, మున్సిపల్

# మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా మన్నె రాజు



### శుభాకాంక్షలు తెలిపిన గుంటి కుమార్ ముదిరాజ్

**మేడ్చల్ , జూన్ 16 (నిఘా న్యూస్):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మన్నె రాజును మండలంలోని కోనాయిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ కోనాయిపల్లి గ్రామంలో ప్రస్తుతం ఉన్న సొసైటీతో పాటు ముదిరాజ్ బిడ్డలు తమ కాళ్లపై నిలబడడానికి మరో సొసైటీని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు గుంటి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు ఒకరిపై ఆధారపడి ఉండకుండా వారి కాళ్లపై వారు నిలబడేలా మత్స్య శాఖ సహకార సంఘం నుంచి పూర్తి సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుంటి దీపక్ ముదిరాజ్, గుంటి రమేష్ ముదిరాజ్, గుంటి కృష్ణ ముదిరాజ్, గుంటి సత్యనారాయణ ముదిరాజ్, గుంటి ఆంజనేయులు ముదిరాజ్, గుంటి భాస్కర్ ముదిరాజ్, జక్కుల యాదగిరి ముదిరాజ్, బోయిని కృష్ణ ముదిరాజ్, గుంటి చిన్న కుమార్ ముదిరాజ్, బొయిని శ్రీనివాస్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# నేడు పోలవరం సందర్శించనున్న బాబు



**పోలవరం, జూన్ 16 (నిఘా న్యూస్):** పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రేపు అనగా 17వ తేదీన సీఎం చంద్రబాబు గారు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయా ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అన్ని విభాగాలను పరిశీలిస్తారని, అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, బారికేడింగ్, వేసవి దృష్ట్యా తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని, హెలీఫ్యాడ్ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ఎస్పీ మేరీ ప్రశాంతి, ఐటీడీఏ పి.ఓ యం. సూర్య తేజ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ మండల అధ్యక్షులు చిన్ని ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ జన్మదిన వేడుకలు ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, పలువురు నాయకులు, కార్యకర్తలు వెలిమినేటి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గరిసే రవి, కాసుల వెంకన్న, అసెంబ్లీ కార్యదర్శి చిన్నపాక నరేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మైసోళ్ల ప్రవీణ్, గోదా రంజిత్, బాలనర్సింహా, మధు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, జూన్ 16 (నిఘా న్యూస్):*

## కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జూన్ 16 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయ్యి ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను ప్రస్తుత కలెక్టర్ వి.పి గౌతమ్,అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్,జిలా విద్యాధికారి సోమశేఖరశర్మ,జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, ఆర్డీఓలు జి. గణేష్, ఎల్. రాజేందర్,జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ,ఖమ్మం అర్బన్ మండల తహశిల్దార్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది,మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



**మేడ్చల్, జూన్ 16 (నిఘా న్యూస్):** ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా కూచార గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ అనే 20 ఏళ్ల యువకుడు తన కుటుంబంతో కలిసి ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. శనివారం అర్ధరాత్రి తన బెడ్ రూమ్ లో చీరతో ఫ్యాన్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గది తలుపులు పగలగొట్టి ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది.





మాజీ ఎంపీ వి.హనుమంతరావు 76వ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన నగర యువజన కాంగ్రెస్ నేత రావుల సుధాకర్. ఈ కార్యక్రమంలో మహంకాళి టెంపుల్ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి శ్రీధర్ గౌడ్ కోటం అనిల్, కిషోర్, సిహెచ్ సుధాకర్, మహేష్ గౌడ్, శశి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జూన్ 16 (నిఘా న్యూస్):*

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

### ఘనంగా విహెచ్ జన్మదిన వేడుకలు




**బాగ్ అంబర్ పేట్, జూన్ 16 (నిఘా న్యూస్):** మాజీ పీసీసీ అధ్యక్షుడు మాజీ ఎంపీ వి.హనుమంతరావు జన్మదినం సందర్భంగా ఆదివారం బాగ్ అంబర్ పేట్ లోని ఆయన నివాసానికి తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వి.హెచ్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను విహెచ్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో మామిడి రైతులకు ఊరట



**చంద్రగిరి, జూన్ 16 (నిఘా న్యూస్):** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మామిడి రైతులకు ఊరట లభించింది. జిల్లాలో మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు, మామిడి ర్యాంపు యజమానులు, మామిడి కాయల మండీల యజమానులు సిండికేట్ గా ఏర్పడి రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారు. రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని జిల్లా కలెక్టర్ తో చర్చించారు. టన్నుకు 30 వేలకు తగ్గకుండా ధర రైతులకు చెల్లించేలా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ నిర్ణయించారు. దీంతో ఎమ్మెల్యే పులివర్తి నాని పై మామిడి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే మురళిని ఆహ్వానించిన నేతలు



**తిరుపతి, జూన్ 16 (నిఘా న్యూస్):** స్థానిక తీర్థకట్టవీధి, మిట్టవీధి లోని బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ పెద్దలు కూటమి ప్రభుత్వం వచ్చాక సొసైటీ మొదటి సమావేశంకు సీనియర్ జర్నలిస్టు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ను బ్రాహ్మణ తెలుగుదేశం పార్టీ సాధికారత సమితి సభ్యులు చిత్రపు హనుమంతరావు, బ్రాహ్మణ మహిళా నాయకురాలు భాగవతుల జయలక్ష్మి లు ఆహ్వానించారు. ఆదివారం స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే మురళికి జర్నలిస్టులు సత్కారం చేస్తుండగా బ్రాహ్మణ పెద్దలు ఎమ్మెలే మురళిని ఆహ్వానించారు.

## పతంజలి యోగ బృందం బైక్ ర్యాలీ



**తిరుపతి, జూన్ 16 (నిఘా న్యూస్):** ప్రాణాయమం చేయండి ప్రాణ శక్తిని పెంచుకోండి, ఆరోగ్యమే మహాభాగ్యం అని చేద్దాం చేద్దాం యోగా చేద్దాం , యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అనే ప్రక్లక్ కార్డులతో తిరుపతి నగరంలోని పలు వీధులలో పతంజలి యోగ బృందం బైకులతో ర్యాలీని నిర్వహించారు. స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ పతాంజలి యోగ బృందం యోగా గురువులు ఆధ్వర్యంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో తిరుపతి ప్రజల అందరికీ తెలిసేలా తిరుపతిలో బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా తిరుపతి ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేందుకు పతాంజలి యోగా బృందం గురువుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో తిరుపతి పతాంజలి యోగ బృందం, గురువులు ప్రభాకర్ స్వామి, చంద్రమౌళి, తెలుగుదేశం పార్టీ బిసి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ జగన్నాథం, రామారావు సుబ్బు, యువరాజు చంద్రశేఖర్, చంద్ర, రోహిత్, తేజశ్రీ మున్సిపల్ పార్క్ వాకర్స్ తదితరులు పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు

# జర్నలిస్టు సాయి నుండి.. ఎమ్మెల్యేగా ఎన్నికైన మురళీమోహన్

### తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యేకు ఆత్మీయ అభినందన సభ



**తిరుపతి, జూన్ 16 (నిఘా న్యూస్):** నన్ను అక్కున చేర్చుకుని, నా ఎదుగుదలకు తోడ్పాటునిచ్చిన జర్నలిస్టు సమాజానికి తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని పూతలపట్టు శాసనసభ్యులు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కే మురళీమోహన్ అన్నారు. జర్నలిస్టుగా సమాజానికి సేవ చేస్తూ ఎమ్మెల్యేగా గెలుపొందిన మురళీ మోహన్ ను ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించి ఘనంగా సత్కరించారు. సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన్ను ఘనంగా సత్కరించారు. ముందుగా సాలిగ్రామ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చక బృందం వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ నా విజయం పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు, జర్నలిస్టు సమాజానికి దగ్గిన గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి తాను ఎమ్మెల్యే కావాలని కలలు కన్నానని చెప్పారు. ఆ కలను సాకారం చేసుకొనేందుకు అనునిత్యం ప్రయత్నం చేసి, ఈ నాటికి నా కలను నెరవేర్చుకున్నానని చెప్పారు. అసెంబ్లీలో ప్రజావాణి తో పాటు జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించే అవకాశం దక్కిందన్నారు. జర్నలిస్టు వృత్తి నుంచి వచ్చిన నాకు ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉంది అన్నారు. నాపై ఎంతో నమ్మకంతో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే అవకాశాన్ని కల్పించారని గుర్తు చేసుకున్నారు. ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గం ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు నన్ను కట్టు బానిసను చేశాయని చెప్పారు. జన్మంతం పూతలపట్టు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించి వారి రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ కు సొంత స్థలం అమకూర్చే బాధ్యతను, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర మాట్లాడుతూ 40 ఏళ్ల చరిత్ర కలిగిన తిరుపతి ప్రెస్ క్లబ్ నుంచి మొట్టమొదటిగా మురళి మోహన్ శాసనసభ్యులుగా చట్టసభలకు వెళ్లే అవకాశం లభించడం అభినందనీయమన్నారు. ఈ విజయం జర్నలిస్టుల సమాజానికి, ప్రత్యేకించి ప్రెస్ క్లబ్ కు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ప్రెస్ క్లబ్ ట్రెజరర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మన మధ్యలో ఉన్న వ్యక్తి ఎమ్మెల్యేగా గెలుపొందడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు ఉమామహేశ్వర రావు, దేవరాజన్, రవికుమార్, రామచంద్రారెడ్డి, నగేష్, సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొందిన మురళికి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అభినందించారు. ఎదురుయే సవాళ్ళను అధిగమించుకుంటూ ముందుకు వెళ్లేందుకు జర్నలిస్టు సమాజం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సన్మాన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్, జాయింట్ సెక్రటరీ దినేష్, ఈసీ మెంబర్లు సునీల్ మహేష్ పరంధామరెడ్డి వసుంధర లతోపాటు సీనియర్ జర్నలిస్టులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 21న యోగా దినోత్సవం..

- ప్రచార యాత్రను నిర్వహించిన యోగ గురువులు
- హాజరైన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు



**తిరుపతి, జూన్ 16 (నిఘా న్యూస్):** పతంజలి యోగ బృందం దేశభక్తితో ప్రచార పాదయాత్రను యోగా గురువులు ప్రభాకర్ స్వామి చంద్రమౌళి బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జరగనున్న కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలలో చైతన్యం కోసం. దేశభక్తితో దైవభక్తితో ఆరోగ్యంగా ఉండాలని పాదయాత్రను నిర్వహించారు . స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగాన్ని తప్పకుండా చేసుకోవాలని అది మన యోగ గురువులు దేశభక్తితో దైవభక్తితో ప్రజలను ఉద్దేశించి పాదయాత్ర నిర్వహించడం శుభ పరిణామమని ప్రజలందరూ కూడా యోగ వ్యాయామాలు, వాకింగ్ వంటి వాటిని పాటించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అందులో దేశభక్తితో వందేమాతరం , తిరుమల శ్రీవారిని గోవింద నామాలతో కొలుస్తూ అనేక రకాలుగా నినాదంతో ప్రజలకు భక్తి భావాన్ని నింపుతూ పాదయాత్రను నిర్వహించడం చాలా మంచి శుభ పరిణామమని అన్నారు. అలాగే యోగ గురువులు మాట్లాడుతూ 21న జరగబోయే ప్రపంచ యోగా దినోత్సవం తిరుపతిలో భక్తిశ్రద్ధలతో దేశమంతా తెలిసేలా యోగ డే ను జరుపు కోవాలని అందరికీ పిలుపునిచ్చారు . టిడిపి బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా గాని వాకింగ్ గాని భక్తిశ్రద్ధలతో చేస్తూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరూ వ్యాయామం యోగా వంటివి ప్రతిదినము చేస్తూ ఆరోగ్యంగా అందరూ బాగుండాలని ఈనెల 21న జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందామని అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు ప్రభాకర్ స్వామి, చంద్రమౌళి, జగన్నాథం, రామారావు, చంద్రశేఖర్, సుబ్బు చంద్ర యువరాజు, తేజశ్రీ, రోహిత్ తిరుపతి పతాంజలి యోగ బృందం తదితరులు పాల్గొన్నారు,

# సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

### పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**తిరుపతి, జూన్ 16 (నిఘా న్యూస్):** అధికారులు సమన్వయంతో పనిచేసే ప్రజలకు మంచి పరిపాలనను అందిద్దామని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పలు శాఖల అధికారులు టిడిపి శ్రేణులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీఎన్జీవో సంఘ నేతలతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించి మంచి పరిపాలనతో నియోజకవర్గం అభివృద్ధి చెందేందుకు కలిసి పని చేద్దామని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలను ఈ సందర్భంగా వారు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పనిగంటలు ఎక్కువైనా ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు ఆయనకు హామీ ఇచ్చారు. ల్యాండ్ టైటిల్ అక్ట్ రద్దుపై న్యాయవాదుల హర్షం అదే విధంగా పలమనేరు బార్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు పై సంతకం చేయడానికి వారు హర్షిస్తూ స్వాగతించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎంతో ఉపయోగకరమైన అంశాలపై తుది నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇక అదే విధంగా టీచర్ అసోసియేషన్, పోలీసులు, పి ఆర్ మరియు ఇతర శాఖల అధికారులుమరియు జనసేన నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. కాణిపాకంలో జనసైనికుల ప్రత్యేక పూజలు పలమనేరు ఎమ్మెల్యేగా అమరనాథ్ రెడ్డి గెలిచిన సందర్భంగా పలమనేరు నియోజకవర్గంలోని పలువురు జనసైనికులు ఆదివారం కాణిపాకం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఇక్కడి నుంచి తరలి వెళ్ళి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## మంత్రి టీజీ భరత్ ను సన్మానించిన పూరి సురేష్ శెట్టి



**వనపర్తి, జూన్ 16 (నిఘా న్యూస్):** ఇటీవలే నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా టిజీ భరత్ ను శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ యువ నాయకుడు, పిలిస్తే పలికే వ్యక్తి టీజీ భరత్ అని, వారి పరిశ్రమల ద్వారా కొన్ని వేల కుటుంబాలకు ఆయనపనికల్పించారనిఅన్నారు. కర్నూలు పట్టణాన్ని అందంగా తీర్చి దిద్దుతారని, యువతకు ఉపాధి కల్పిస్తారని ఆశిస్తున్నామని పూరి సురేష్ శెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం శెట్టి, బాదం వెంకటేశ్వర్లు, బీచ్ పుల్లయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలను పరిష్కరించండి



**కీసర, జూన్ 16 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు లోని సుచిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని సమస్యల గురించి నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డిని కాలనీ అసోసియేషన్ సభ్యులు కలసి వినతిపత్రం అందజేశారు. అంతరం చైర్మన్ కాలనీలోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని కాలనీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చుక్కల నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి.కుమార్, ఉపాధ్యక్షులు ఇ.రఘుపతి రెడ్డి, టి.రాంప్రసాద్, కోశాధికారి వీర సావర్కర్ యాదవ్, చీఫ్ అడ్వైజర్, హరి నారాయణ రెడ్డి, జి.నరేష్, అసిస్టెంట్ సెక్రెటరీ లక్ష్మణరావు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో భద్రకాళి నృత్య బృందం ప్రదర్శనలు



**వరంగల్, జూన్ 16 (నిఘా న్యూస్):** శ్రీ భద్రకాళి నృత్య కళ క్షేత్రం హనుమకొండ వారు జూన్ 15 శనివారం రోజున రాత్రి ఆరు గంటలకు శ్రీశైలం దేవస్థానం లో కళారాధన నిత్య కళారాధన కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగినది ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి శ్రీ భద్రకాళి నృత్య కళా క్షేత్రం హనుమకొండ నుండి బస్సులో కూచిపూడి కళాకారులు 20 మంది బయలుదేరి వెళ్లడం జరిగినది శ్రీశైలంలో కూచిపూడి నృత్యం ప్రదర్శించి బహుమతులు పొందారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం దేవస్థాన నృత్య గురువు సాయికుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ షీల్డ్ తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి నృత్య కళాక్షేత్రం కూచిపూడి గురువులు సుభాషిని వారి ఆధ్వర్యంలో శ్రీశైలంలో జరిగిన కూచిపూడి ప్రదర్శనకు వెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాకారులు మనస్విని, శ్రీ హాసిని, వినూత్న, శాన్వి శ్రీ, అన్విక, దీక్షిత, అద్భుత, శ్రీ వర్ష, అక్షిత, తేజశ్రీ, సంజన, కృతిక, సహస్ర, మన్విత, సుకృత, సహస్ర, హాని హ్యాపీ బహుమతులు పొందిన కళాకారులకు పలువురు అభినందనలు తెలిపారు.

## సెల్ ఫోన్ దొంగిలించారని దాడి

### పోలీసులకు భాదితుల ఫిర్యాదు



**పలమనేరు, జూన్ 16 (నిఘా న్యూస్):** సెల్ ఫోన్ దొంగిలించారని ఇద్దరు యువకులను గదిలో బంధించి ఓవ్యక్తి దాడి చేశాడని భాదితులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు భాదితులు హరిక్రిష్ణారెడ్డి, సోమశేఖర్ కలిసి మీడియాతో మాట్లాడుతూ పట్టణ సమీపంలోని బొమ్మిదొడ్డి రోడ్డు ప్రక్కన తన స్నేహితుడు లోకేష్ ఇంటివద్ద ఉండగా అక్కడకు వచ్చిన జాఫర్ తన సెల్ ఫోన్ దొంగిలించారని తమను దుర్భాషలాడి, దాడిచేసి అనంతరం గదిలో బందించడమే కాకుండా కత్తితో తమపై దాడి చేశాడన్నారుసుమారు నాలుగు గంటలు గదిలో ఉంచి,బెల్టుతో కొట్టి చిత్రహింసకు గురిచేసి నరకం చూపించాడని భాదితులు వాపోయారు. ఈ సంఘటనపై ఆదివారం పోలీసులకు పిర్యాదు చేసామని వివరించారు.

### న్యాయవాది ఫోర్జరీ కేసులో...

# భాదిత మహిళలకు న్యాయం జరిగేనా..!



**పలమనేరు, జూన్ 16 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ సిటీలో నివాసముంటున్న హైకోర్టు న్యాయవాది గోవర్ధన్ రెడ్డితో బాటు మరో 5 మందితో కలిసి రొంటకుంట్ల వద్దనున్న కోట్లాది రూపాయల విలువైన మూడు ఎకరాల 54 సెంట్ల భూమికి వారసులైన మహిళలను ఏమార్చి, ఫోర్జరీ సంతకాలతో కొట్టేయాలనుకున్న నిందితులపై భాదితురాళ్ల ఫిర్యాదు మేరకు గంగవరం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నగోవిందు మే24వ తేదీ కేసునమోదు చేశారు. కాగా పోలీసులు ఆ ఆరు మంది నిందితులనుపై కేసు నమోదు చేసి ఇప్పటికి 20 రోజులు కావస్తున్నా , నిందితులను అరెస్టు చేయక పోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించు కుంటున్నారు. పైగా ఈకేసులో నిందితులను అన్నివిధాలా వెనుకనుండి నడిపించి, పరోక్షంగా చక్రం తిప్పిన మరో ప్రధాన సూత్రధారిని మాత్రం పోలీసులు కనీసం విచారించకుండా, ప్రక్కన పెట్టడంపై పలు అనుమానాలు కలిగిస్తున్నాయని, అలాగే కేసులోని నిందితులు ముఖానికి మాస్కులు వేసుకొని పట్టణంలో దర్జాగా తిరుగుతున్నారని స్థానికులు అంటున్నారు. కేసులోని ప్రధాన నిందితులను వెంటనే అరెస్ట్ చేయక పోవడంతో నిందితులు కేసునుండీ తప్పించుకోవడానికి కోర్టును ఆశ్రయించి బెయిల్ తెచ్చుకోవడానికి పోలీసులే నిందితులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు స్థానికులు చర్చించుకొంటున్నారు.కేసు నమోదై 20 రోజులు పూర్తి అవుతున్నా, రాజకీయ వత్తిడులు కానీ,లేదా మరో రకమైన కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే అయితే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందా లేదా చూడాలి. ప్రశాంతతకు మారుపేరుగా వుండే పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గంగవరం సాయిగార్డెన్ సిటీనందు గత మే నెల 23వ తేదీన బాధిత మహిళలకు తమను మోసం చేసిన హైకోర్టు లాయర్ పై దాడి చేసేందుకు రావడంతో స్థానికంగా కలకలం రేపింది. కోట్లాది రూపాయలు భూములను కొట్టేయాలన్న న్యాయవాదులు కూడా ఇక్కడ ఉన్నారా అంటూ ముక్కున వేలేసుకున్నారు.

# ఆలోచనలను అమ్ముకుంటున్న మేధావులు

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆలోచనలు
- మేధావుల మౌనం ప్రమాదకరం
- ప్రోగ్రెసివ్ ఫోరం సమావేశంలో ప్రొ. యుగల్ రాయలు






**ఖమ్మం, జూన్ 16(నిఘా న్యూస్):** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మేధావుల ఆలోచనలు సాగాలని నాగపూర్ యూనివర్సిటీ ప్రొ. యుగల్ రాయలు తెలిపారు. మేధావులు కొందరు రాజకీయ, ఆర్థిక లక్ష్యాలను ఎంచుకుని తమ ఆలోచనలను విక్రయిస్తున్నారని ఈ క్రమంలోనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం ఖమ్మంజిల్లా స్థాయి సమావేశం ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యుగల్ రాయలు మాట్లాడుతూ గతంలో మేధావులు,విద్యావంతులు అట్టడుగు వర్గాల ప్రజల గురించి ఆలోచించడమే గాక ప్రభుత్వాల తీరును ప్రశ్నించే వారని ప్రజలకు మద్దతుగా నిలిచే వారని ఆయన తెలిపారు. దురదృష్టవ శాత్తు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు, ప్రజలను భ్రమల్లోకి గురి చేసేందుకు కొందరు తమ మేధా సంపత్తిని ఉపయోగిస్తున్నారని ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమన్నారు. చైతన్య వంతమైన ఆలోచనలతో ప్రజల కోసం ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి తప్ప పాలకుల ప్రాపకం కోసం తమ ఆలోచనలను అమ్ముకోరాదని యుగల్ రాయలు తెలిపారు. ప్రోగ్రెసివ్ ఫోరం ప్రజల సమస్యలను గుర్తించి ప్రజలను చైతన్యపరిచి పరిష్కారానికి ప్రోగ్రెసివ్ ఫోరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. కమిటీ అధ్యక్షులుగా ప్రముఖ వైద్యులు వై. ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కె. శరతాబాబు, ప్రధాన కార్యదర్శిగా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఉపేంద్రనాథ్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కె. విష్ణుమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కోసూరి ప్రసాద్, డాక్టర్ నారాయణ, వెంకట రమణ, అంకిత రవి, బెజ్జంకి ప్రభాకరాచారి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి సాక్షిగా... ఎన్నికైన అబద్దాల కమిటీ

## మాట తప్పిన అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి




- ఎన్నికల ముందు కొత్త సభ్యత్వంపై హామీ
- బాధ్యతలు స్వీకరించి 15 నెలలు
- సభ్యత్వంపై ఉసేత్తని కార్యవర్గం
- కమిటీ తీరుపై అంబర్ పేట గ్రామస్తుల నిరసన

**అంబర్‌పేట్, జూన్ 16(నిఘాన్యూస్):** అంబర్ పేట మహంకాళి అమ్మవారి దేవాలయానికి తెలంగాణ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ప్రతి ఆది, మంగళ, శుక్రవారం అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.బోనాలు దసరా పండుగల సందర్భంగా దేవాలయానికి భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది. మహంకాళి అమ్మవారిని భక్తితో కొలిస్తే అన్ని వరాలు దక్కుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అటువంటి ప్రత్యేకత కలిగిన అంబర్ పేట మహంకాళి అమ్మవారి దేవాలయానికి ఒక కార్యవర్గం ఉంది. ప్రతి మూడేళ్లకు ఒకసారి అంబర్ పేట దేవస్థాన సేవాసమితికి సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. 15 నెలల క్రితం కమిటీకి ఎన్నికలు జరగగా సభ్యులు రహస్య బ్యాలెట్ పద్ధతిన శంకర్ గౌడ్ ప్యానల్ ను ఎన్నుకున్నారు. ఎన్నికలకు ముందు శంకర్ గౌడ్ ప్యానల్ దేవస్థానసేవా సమితిలో కొత్తవారికి సభ్యత్వం, చనిపోయిన, పని పాటల వారికి సభ్యత్వం ఇస్తామని హామీ ఇచ్చింది. అలాగే బురుజు గల్లీలో ఉన్న హనుమాన్ దేవాలయ నిర్మాణం అంబర్ పేట ప్రధాన రహదారిపై ఉన్న పోత లింగన్న దేవాలయాన్ని (బొడ్రాయి) అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ప్యానెల్ విజయం సాధించింది. శంకర్ గౌడ్ ప్యానల్ ఇచ్చిన హామీలను నమ్మిన దేవస్థాన సేవాసమితి సభ్యులు వారికి మద్దతు పలికి భారీ మెజార్టీ కి గెలిపించారు.

కమిటీ గెలిచిన తర్వాత కొన్ని రోజులకే బోనాల పండుగ రావడం. ఆ తర్వాత మరికొన్ని రోజులకు దసరా నవరాత్రి ఉత్సవాలు రావడంతో కమిటీ ఇచ్చిన హామీలపై చర్చించడానికి కూడా సమయం దొరకలేదు. ఈ క్రమంలోనే సభ్యత్వం లేని వారు తమకు కమిటీలో సభ్యత్వం దక్కుతుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. నెలలు గడుస్తున్న శంకర్ గౌడ్ ప్యానల్ సభ్యత్వంపై చర్చించడానికి ముందుకు రాకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. సభ్యత్వం పై మాట తప్పిన కమిటీపై అంబర్ పేట గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. అలాగే శంకర్ గౌడ్ ప్యానల్ హామీ ఇచ్చిన బుర్జు గల్లీ హనుమాన్ దేవాలయం, బొడ్రాయి పునర్నిర్మాణం ఎప్పుడు చేపడతారని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికైన కమిటీకి కాలపరిమితి సగం పూర్తయిన కొత్త సభ్యత్వంపై, దేవాలయాల నిర్మాణంపై ఎప్పుడు నిర్ణయం తీసుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తారు. ఇచ్చిన హామీలపై కమిటీ ఎందుకు కాలయాపన చేస్తుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా శంకర్ గౌడ్ ప్యానల్ సర్వసభ్య సమావేశం నిర్వహించి కొత్త సభ్యత్వంపై, దేవాలయాల నిర్మాణంపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

అంబర్ పేట దేవస్థానం సేవా సమితికి కొత్త కార్యవర్గం ఎన్నికై ఏడాదిన్నర గడుస్తున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జీవన్ గౌడ్ ఆరోపించారు. కనీసం చనిపోయిన సభ్యులకు కుటుంబాలకు, పని పాట వాళ్లకు సైతం సభ్యత్వం ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. అంబర్ పేటకు పెద్దదిక్కైనా వి. హనుమంతరావుకు సైతం కమిటీలో సభ్యత్వం ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. కొత్త సభ్యత్వం ఇస్తామని, రెండు దేవాలయాలను నిర్మిస్తామని చెప్పిన శంకర్ గౌడ్ ప్యానెల్ మాట తప్పిందని ఆయన విమర్శించారు. బోనాలకు ముందే హామీలపై కమిటీ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రుషికొండని సందర్శించిన గంటా శ్రీనివాస రావు



**విశాఖపట్నం, జూన్ 16 (నిఘా న్యూస్):** స్థానిక నాయకులతో కలిసి భీమిలి ఋషికొండ భవనంలోకి గంటా శ్రీనివాసరావు ఆదివారం వెళ్లడం జరిగింది. ఈ భవనములో ఖరీదైన ఇంటీరియర్స్ ఫర్నిచర్ సుమారు 500 కోట్లతో నిర్మాణం చేపట్టారు. సీఎం క్యాంప్ కార్యాలయంగా ఉపయోగిస్తారని గత ప్రభుత్వ హయాంలో ప్రచారం చేశారు. ఋషికొండ భవన నిర్మాణం అంచనాలను రహస్యంగా ఉంచారు.ప్రభుత్వ భవనమైన ప్రజా వేదికను అనుమతులు లేవనే కారణంతో జగన్ సర్కారు కూల్చివేసిందని గంటా శ్రీనివాసరావు అన్నారు.

# ఇక్బాల్ క్రికెట్ గ్రౌండ్ ను ప్రారంభించిన ఈటల







**కీసర, జూన్ 16 (నిఘా న్యూస్):** కీసర మండలం హరిదాస్ పల్లి గ్రామంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నూతన ఇక్బాల్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమి హెడ్ కోచ్ మొహమ్మద్ ఇక్బాల్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఇక్బాల్ అకాడమి నుంచి కొంత మంది క్రీడాకారులు దేశ అంతర్జాతీయ క్రికెట్ లో ప్రాతినిధ్యం వహించినందుకు సంతోషం వక్త్యం చేశారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన మోటే జస్వంత్ మరికొంత మంది క్రీడ కారులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మోటే సాయి కుమార్, రమేష్ వేముల రామారావు ఆది మూలం క్రీడాకారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారులు






## ఆవాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్బాస్

**వనపర్తి, జూన్ 16(నిఘా న్యూస్):** సమాజంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడీ చేసి లాభం పొందుతున్నారని ఆవాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్బాస్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండ్ల రాజు అధ్యక్షతన తరగతులు ప్రారంభించగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ ఎప్పుడూ కార్మికుల శ్రమ వల్ల లాభం వస్తుందని, దీనిని 1867లో కారల్ మార్క్స్ పెట్టుబడి గ్రంథం ద్వారా వివరించారన్నారు. సరళీకరణ విధానాలు, కార్మికులపై ప్రభావం అనే అంశంపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ క్లాస్ బోధించారు. 1991 నుండి ప్రారంభమైన సరళీకరణ విధానాల గురించి నేటి వరకు జరిగిన పరిణామాలను కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను ఆయన వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, నేడు కార్మిక సంఘం పెట్టుకోవడం కష్టంగా మారిందని, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు లేకుండా పోయిందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కోశాధికారి శారద, సహాయ కార్యదర్శి రమేష్, గంధం మదన్, బుచ్చమ్మ, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, హమాలి, అంగన్వాడి, ఆశ, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీ కొని ఒకరు మృతి





**మధిర, జూన్ 16(నిఘా న్యూస్):** పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో ప్రధాన రహదారిపై రెండు బైకులు ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు క్రాస్ అవుతుండగా రెండు బైకులు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో సిరిపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ కనకపుడి జోజి(40) మృతి చెందగా, మరొకరు కిష్టాపురం గ్రామానికి చెందిన భూక్య ప్రసాద్ కు తీవ్ర గాయాలు కావడంతో మధిర రెస్క్యూ టీం సభ్యులు దోర్నాల రామకృష్ణ తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో మృతి చెందిన కనకపూడి జోజికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న టౌన్ ఎస్ఐ సంధ్య మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పట్టపగలే బంగారం దొంగతనం సీసీ కెమెరాల్లో రికార్డు





**షాద్‌నగర్, జూన్ 16 (నిఘా న్యూస్)** మనవరాలుకు ఫంక్షన్ లో బంగారం పెడుదామని ఆశించి తులం బంగారం కొని బ్యాగులో పెట్టుకొని లేడీస్ కార్నర్ కు వెళితే ఇద్దరు మహిళలు వెంబడించి దొంగలించిన వైనం. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని వెంకటరమణ జ్యువలరీ షాప్ పక్కన గల మహాదేవ్ లేడీస్ కార్నర్ లో ఆదివారం సూరారం గ్రామానికి చెందిన చక్కెర భారతమ్మ అనే మహిళా తన కూతురు, మనవరాలు ఫంక్షన్ కు కొన్న తులం బంగారం తన బ్యాగులో పెట్టుకొని షాపింగ్ చేస్తుండంగా ఎప్పటినుంచో ఈమె ను వెంబడిస్తూ ఇద్దరు మహిళలు లేడీస్ కార్నర్ షాప్ లోకి వెళ్లి చకచక్యంగా తమ చేతివాటం ప్రదర్శించి బ్యాగు లో ఉన్న బంగారం దొంగలించారు. తరువాత తేరుకొన్న మహిళా బ్యాగు లో చూస్తే బంగారం దొంగలించబడిందని గ్రహించి లబోదిబో అంటు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇద్దరు మహిళలు వెంబడించి దొంగతనం చేసినట్టు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఎంతో కష్టపడి కూడ గట్టుకున్న డబ్బుతో మానవరాలికి బంగారం పెడదా మనుకుంటే ఇలా జరిగిందని తనకు న్యాయం చేయాలని సదరు మహిళ భారతమ్మ కోరారు.

# ఎస్ఎఫ్ఏ పై పారిశుద్ధ్య కార్మికుడి దాడి

## నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు



**అంబర్‌పేట్, జూన్ 16(నిఘా న్యూస్):** విధులకు రాకున్నా హాజరు వేయాలనీ, ఎన్నికల్లో పనిచేసిన విధుల తాలూకు డబ్బులు ఇప్పించలేదనే కోపంతో జిహెచ్ఎంసి సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై పారిశుధ్య కార్మికుడు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ నార్త్ లాలాగూడ ఆర్య నగర్ కు చెందిన ఎం. శ్రీనివాస్ జిహెచ్ఎంసి సర్కిల్-6 పరిధిలోని హిమాయత్ నగర్ లో ఎస్ఎఫ్ఏగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం శ్రీనివాస్ వద్ద కామాటీగా పనిచేస్తున్న జె.శివప్రసాద్ చిత్తుగా మద్యం సేవించి వచ్చాడు. వచ్చిందే తడవుగా ఎలక్షన్ బిఎల్ఓకు సంబంధించిన డ్యూటీ అమౌంట్ ను తనకు ఇప్పించాలని, డ్యూటీకి రాకుండా హాజరు వేయాలని శివ ప్రసాద్ ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్ తో గొడవకు దిగి అతనిపై దాడి చేసి తలపై కొట్టాడు. ఈ దాడిలో తల వెనుక భాగంలో గాయం కావడంతో బాధితుడు శ్రీనివాస్ నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




- రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులు
- ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్న అర్హులు
- ఎన్నికలు ముగియడంతో ఆశలు

**పెబ్బేరు, జూన్16 (నిఘా న్యూస్):** నూతన రేషన్ కార్డుల జారీపై ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం కొత్త కార్డులకు శ్రీకారం చుడుతుందనే ఆశతో పేద, మధ్య తరగతి ప్రజలు ఉన్నారు. ఆరేళ్లుగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టగా, ఈ పథకాలన్నింటికి రేషన్ కార్డులే ప్రామణికంగా తీసుకుంటోంది. అయితే, అర్హులకు న్యాయం జరిగేందుకు కొత్త కార్డులను మంజూరు చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది.

### ఎన్నికలు ముగియడంతో ఆశలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ప్రకటించడంతో అర్హుల్లో ఆశలు చిగురించాయి. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో నూతన రేషన్ కార్డుల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభిస్తుందనే ఆశతో ఉన్నారు.గత ప్రభుత్వంలో కార్డుల ప్రక్రియ అంతంత మాత్రంగానే సాగింది.ఆధార్ అనుసంధానం, పేర్లలో తప్పుల సవరణలు తదితర కారణాలతో సవరించుకున్న వారి రేషన్ కార్డులు జాబితాలో లేకుండా పోయాయి. దానికి సంబంధించిన వివరాలు స్థానిక రెవెన్యూ కార్యాలయాల్లోనూ అందుబాటులో లేకపోవడం వివిధ పథకాలకు అర్హులైన వారు చాలా మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

### ఓపెన్ కాని లాగిన్

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు రేషన్ కార్డులనే ప్రమాణికంగా తీసుకుంటున్నాయి. ప్రస్తుతం ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం ఈపాస్ సైట్ ను వినియోగించుకునేందుకు ప్రభుత్వం లబ్దిదారులకు అవకాశం కల్పించింది. సవరణలకు దరఖాస్తులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు పంపాల్సి ఉంటుంది. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం జిల్లా వ్యాప్తంగా సుమారు వేల మంది దరఖాస్తు చేసుకున్నారు.. కానీ సుమారు ఏడు సంవత్సరాలుగా లాగిన్ ఓపెన్ కాక పోవడంతో నూతన రేషన్ కార్డుల కోసం ప్రజలకు ఎదరుచూపులు తప్పడం లేదు.

### అందని ప్రభుత్వ పథకాలు

డబుల్ బెడ్రూమ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్కార్లే ప్రామాణికంగా అధికారులు పరిగణిస్తున్నారు. ఇంటింటి సర్వే చేపట్టినట్లు చెప్పిన అదికారులు ఎంత మందిని లబ్దిదారులుగా గుర్తించారు. ఎంత మందిని తిరస్కరించారు.ఏ కారణాల చేత తిరస్కరించారనేది మాత్రం ఇప్పటి వరకు చెప్పడం లేదు.ఒకే కుటుంబానికి చెందిన వారు వివాహాల తర్వాత విడిగా ఉంటున్నారు. ఇలాంటి కుటుంబాలలో పేరును తొలగించినా కొత్త రేషన్ కార్డులు మాత్రం జారీ కాలేదు. ఇలాంటి వారు జిల్లాలో వేలసంఖ్యలో ఉన్నారు.ఒక కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి పేరును నెల రోజుల్లో తొలగిస్తున్నారు. అదే క్రమంలో పుట్టిన వారి పేర్ల నమోదుకు మాత్రం అవకాశం లేదు.ఆధార్ కార్డుల్లోనూ మార్చుకునే అవకాశం కల్పించడం లేదు.బయోమెట్రిక్ పని చేయక,ఈ పాస్ లో వేలిముద్ర సరిగా పడక పోయినా రెండు నెలల తర్వాత రేషన్ జాబితాలో పేరు లేకుండా పోతోంది. సమస్యల్ని అధిగమించి ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

# ప్రతిరోజు జ్ఞానామృత సత్సంగం

## హాజరు కావాలని ప్రజలకు విజ్ఞప్తి



**తిరుపతి, జూన్ 16(నిఘా న్యూస్):** ప్రతి ఆదివారం సాయంత్రం 6-8 గం వరకు ప్రభాకర్ గురూజీ అధ్యక్షతన జరుగు మన జ్ఞానామృత సత్సంగంకు అందరు హాజరు కావడానికి ప్రయత్నం చేయండి. పూజ్యులు బ్రహ్మర్షి చాగంటి కోటేశ్వర రావు జన్మదినము జరుపుకుందాం. అదే విధంగా ధర్మం విజయం సాధించినందుకు విజయోత్సవం జరుపుకుందాం. భగవద్గీత బుక్స్ ఇచ్చి నేర్పించబడును. సనాతన ధర్మం విశ్యంలోనే చాలా గొప్పది. శాశ్వతమైనది. అలాంటి విషయాలు మనం, మన సత్సంగంలో తెలుసుకోవడం మన అదృష్టం . ఆంతరంగిక జీవనం విస్మరిస్తున్నారు. చేయకూడని పనులు చేసి జీవితం దుర్బలము చేసుకోకూడదు. సత్సంగం ద్వారా మనస్సు శాంతి, సంతృప్తి కలుగుతుంది. ఈ శరీరం ఉన్నంత వరకు పది మందికి సహాయం చేద్దాం, జ్ఞానాన్ని పంచుదాం చేయూత నిద్దాం. మంచిగా జీవిద్దాం సత్సంగం అందరిది మీరు మీ స్నేహితులను, బంధువులను కూడా తీసుకురావచ్చు . కలి పురుషుని మాయ వలన చెడు కర్మలకు వెళ్లి నట్టుగా మంచి కార్యాలకు వెళ్ళలేరు. మాయ నుంచి తప్పించుకోవాలంటే సత్పురుషుల సహవాసం, సత్సంగాలకు వెళ్ళాలి, చివర వెంకటేశ్వర స్వామి పూజ, ప్రసాద వితరణ వుంటుంది, గోవింద సేవా మండలి, పతాంజలివారిచే అందరికి ఆహ్వానం.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com